నకిరేకల్‌లో బీఆర్ఎస్ గెలుపు పక్కా

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య
- నకిరేకల్‌లో ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్‌తో కలిసి రోడ్ షో
- కట్టంగూర్, చిట్యాలలో ఇంటింటి ప్రచారం



నకిరేకల్: రోడ్ షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పక్కన ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ బీఆర్ఎస్ నాయకుడు చెరుకు సుధాకర్

నకిరేకల్, నవంబర్ 28 : ఎవ్వరూ ఎన్ని కుట్రలు పన్నిన సర్వేలన్నీ సీఎం కేసీఆర్‌వైపే ఉన్నాయని, బీఆర్ఎస్ గెలుపు పక్కా అని ఎంపీ బడుగుల లింగయ్య, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచార ముగింపు సందర్భంగా నకిరేకల్ కనకదుర్గ ఆలయం నుంచి ఇందిరాగాంధీ సెంటర్, మూసీరోడ్డు, డాక్టర్స్ కాలనీలోనున్న బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వరకూ బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ ఓటమి భయంతో కాంగ్రెస్ నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని, నకిరేకల్‌లో యువతకు గంజాయి తాపిస్తూ రూ. 500, 200 ఇచ్చి ఇళ్లలకు వేసిన బీఆర్ఎస్ పోస్టర్ల, స్టిక్కర్స్‌ను చించివేయిస్తున్నారని, ప్రచార రథాలపై దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. పట్టణంలో అయ్యప్ప ఆలయం నిర్మిద్దామనుకుంటే ఆనాడు హైకోర్టులో పిటిషన్ వేసి అడ్డుకుంది వేముల వీరేశం కాదా అని ప్రశ్నించారు. నకిరేకల్ పట్టణాన్ని రూ.130 కోట్లతో అభివృద్ధి చేశానన్నారు. గురువారం జరగబోయే ఎన్నికల్లో అరాచకవాదాన్ని తిప్పి కొట్టి ప్రశాంత పాలనకు ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్, చింతల సోమన్న, నలగాటి ప్రసన్నరాజ్, సందినేని వెంకటేశ్వర్‌రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, మున్సిపల్‌చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, వైస్ చైర్మన్ మురారిశెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, జడ్పీటీసీ మాద ధనలక్ష్మీనగేష్, సింగిల్‌విండో చైర్మన్ మహేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గొర్ల వీరయ్య, బీఆర్ఎస్ మండల, పట్టణాధ్యక్షులు నవీన్‌రావు, సైది రెడ్డి, సీనియర్ నాయకులు నడికుడి వెంకటేశ్వర్లు, సోమ యాదగిరి, కొండ జానయ్య, గుర్రం గణేష్, కొండ వెంకన్న, రాచకొండ వెంకన్న, శ్రవణ్, దైద పరమేశ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

రైతుబంధును ఆపిన కాంగ్రెస్‌ను ఓడించాలి : ఎమ్మెల్యే చిరుమర్తి

కట్టంగూర్, నవంబర్ 28 : రైతుబంధు డబ్బులు వేయకుండా అడ్డుపడిన కాంగ్రెస్‌ను ఓడించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని రసూల్‌గూడెం, అయిటిపాముల, అంబేద్కర్‌నగర్‌లో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. సాగుకు పెట్టుబడుల కోసం అవసరమున్న సమయంలో రైతు కడుపున కాంగ్రెస్ పార్టీ మట్టి కొట్టిందన్నారు. బీఆర్ఎస్ ప్రభంజనంలో కాంగ్రెస్ కొట్టుకుపోవడం ఖాయమన్నారు. నియోజకవర్గం ప్రశాంతంగా ఉంటాలంటే బీఆర్ఎస్ కార్తు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన 100మంది ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఊట్కూరి ఏడుకొండలు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, ఎంపీటీసీలు నలమాద వీరమ్మాసైదులు, బెల్లి మహాలక్ష్మిసుధాకర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొడ్డుపల్లి హనుమయ్య. గ్రామశాఖ అధ్యక్షులు చౌగోని జనార్దన్, చౌగోని నాగరాజు పాల్గొన్నారు.

మరోసారి గెలిపించండి మరింత అభివృద్ధి చేస్తా

చిట్యాల : తనను ఆశీర్వదించి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని నకిరేకల్ బీఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాల మున్సిపాలిటీలోని 7,8వ వార్డుల్లో మంగళవారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వ్యాపార సముదాయాలు, ఇళ్లలోని ఓటర్లను కలిసి తనకు మరోసారి ఓటు వేసి గెలిపించాలని కోరారు. పట్టణంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్, మార్కెట్ షాపింగ్ కాంప్లెక్స్‌ల నిర్మాణాలు చివరి దశకు వచ్చాయని ఎన్నో ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని జాతీయ రహదారికి ఇరువైపులా మురికి కాల్వ నిర్మాణం పూర్తి చేశామని ఈ సందర్భంగా వివరించారు. ఇందిరా నగర్‌లో ముస్లింలను కలిసి ఎల్లప్పుడు ముస్లిం సంక్షేమం కోసం పనిచేస్తున్న బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జడల అదిమల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మండె సైదులు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, నాయకులు గుండెబోయిన సైదులు, వనమా వెంకటేశ్వర్లు, శేపూరి రవీందర్, బెల్లి సత్తయ్య, జిట్ట పద్మ, జమాండ్ల జయమ్మ, పందిరి గీత, గోధుమగడ్డ జలంధర్‌రెడ్డి, పాటి మాధవరెడ్డి, జమీరుద్దీన్, ప్రవీన్ పాల్గొన్నారు. అలాగే వెలిమినేడు గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

నకిరేకల్ రోడ్‌షోకు హాజరైన ప్రజలు

బీఆర్ఎస్‌లో చేరికలు

నకిరేకల్, నవంబర్ 28: నకిరేకల్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ యూత్ నాయకులు శరత్‌కుమార్, డీజే రాజు ఆధ్వర్యంలో 50 మంది బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు సందినేని వెంకటేశ్వరరావు గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు జయప్రకాశ్, ఆంజనేయులు, మహేశ్, రాజు, ఉమేశ్, శ్రవణ్, ధోని, ప్రసన్న, మధు, శివ, వెంకటేశ్, శివ, భాష పాల్గొన్నారు.

నకిరేకల్ : వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ యూత్ నాయకులు

శాలిగౌరారం: ఆకారంలో గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న వెంకన్నగౌడ్

శాలిగౌరారం : మండలంలోని ఆకారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుంచి 10 కుటుంబాలు మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మండలాధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీటీసీ వలిశెట్టి చంద్రకళాదశరథ, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బైరు నాగరాజుగౌడ్, మాజీ జడ్పీటీసీ అయితగోని సునీత, అక్కెనపెల్లి లింగయ్య, దార అశోక్, కృష్ణ, సత్తయ్య, సైదులు, హరీశ్, బస్వరాజు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చిరుమర్తికి మద్దతుగా ప్రచారం

రామన్నపేట, నవంబర్ 28 : : నకిరేకల్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కారుగుర్తుపై ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీ బలరాం, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ బొక్క మాధవరెడ్డి, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షం రెడ్డి, సర్పంచులు ఎడ్ల మహేందర్‌రెడ్డి, అప్పం లక్ష్మీనర్సు, అంతటి పద్మా రమేశ్, పిట్ట కృష్ణారెడ్డి, మెట్టు మహేందర్‌రెడ్డి, నీల జయలక్ష్మీదయాకర్, రేఖయాదయ్య, ఉప్పు ప్రకాశ్, ముత్యాల సుజాతారవి, కోళ్ల స్వా మి, కాటేపల్లి సిద్దమ్మాయాదయ్య,కాల్య యామినీ శ్రవణ్‌కుమార్, ధర్నె రాణి, ఎంపీటీసీలు గొరిగె నర్సింహ, వేమవరపు సుధీర్‌బాబు, గోగు పద్మాసత్తయ్య, గాదెపారి జాత, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు పోతరాజు సాయికుమార్, ప్రధానకార్యదర్శి జాడ సంతోష్, ఉపసర్పంచ్ పొడిశెట్టి కిషన్ పాల్గొన్నారు.

రామన్నపేట: వెల్లంకి గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు

నకిరేకల్ : వల్లభాపురంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న జడ్పీటీసీ మాద ధనలక్ష్మీనగేశ్

కట్టంగూర్ : ఎర్రసానిగూడెంలో గీత కార్మికుడిని ఓటు అడుగుతున్న బీఆర్ఎస్ నాయకులు

నార్కట్‌పల్లి : చిరుమర్తి గెలుపు కోసం ప్రచారం చేస్తున్న పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు

నకిరేకల్ : మండలంలోని వల్లభాపురం నకిరేకల్ జడ్పీటీసీ మాద ధనలక్ష్మీనగేశ్ మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు భీమనబోయిన ప్రసాద్, ఉపాధ్యక్షుడు నిమ్మల సైదులు, మాజీ సర్పంచ్ భీమనబోయిన వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు మాద లక్ష్మీనారాయణ, బత్తిని రామకృష్ణ పాల్గొన్నారు. మండలంలోని పలు గ్రా మాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఊట్కూరి ఏడుకొండలు, సర్పంచులు సిరిగిరెడ్డి వినోద, పిన్నపురెడ్డి నర్సిరెడ్డి పాల్గొన్నారు

నార్కట్‌పల్లిలో ఆర్యవైశ్యుల ప్రచారం

నార్కట్‌పల్లి : ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో మంగళవారం నార్కట్‌పల్లి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు దోసపాటి విష్ణు మాట్లాడుతూ వైశ్యుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని అందుకోసం కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. అనంతరం దుకాణ సముదాయాలకు తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పసునూరి శ్రీనివాస్, బండారు శ్రీను, రమేశ్, రఘు పాల్గొన్నారు.

'తుంగతుర్తిలో గాదరి కిశోర్ గెలుపు ఖాయం'

శాలిగౌరారం, నవంబర్ 28: తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ గెలుపు ఖాయమని బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు కట్టా వెంకట్‌రెడ్డి అన్నారు. మం డలంలోని అడ్లూర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులతో మం గళవారం కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు దొనకొండ అంజయ్య, బిల్లకంటి శ్రీనివాస్, పోలె వినోద్, వెంకన్న పాల్గొన్నారు.

శాలిగౌరారం: అడ్లూర్‌లో ఓటు అభ్యర్థిస్తున్న వెంకట్‌రెడ్డి

గ్రామాల్లో పోలీస్ కవాతు

కట్టంగూర్, నవంబర్ 28 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం పరడ, ఈదులూరు, మునుకుంట్ల, నారెగూడెం గ్రామాల్లో సెంట్రల్ ఫోర్స్, ఐటీబీటీ బార్డర్ పోలీస్ కమాండర్లు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. శాంతి భద్రతల పరిరక్షణకు కవాతు నిర్వహించినట్లు ఎస్ఐ దూది రాజు తెలిపారు.